andhrajyothy.com శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 37.8 | కనిష్ఠం 25.8

ఆంధ్రజ్యోతి

నిజామాబాద్ జిల్లా వార్తలు

5 శనివారం 15 జూన్ 2024



జిల్లా విద్యార్థికి ఐసెట్‌లో 461వ ర్యాంక్



నిజామాబాద్ అర్బన్, జూన్ 14: శుక్రవారం విడుదలైన ఐసెట్ ఫలితాల్లో జిల్లాకు చెందిన విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో ర్యాంకు వచ్చింది. నగరానికి చెందిన ధాత్రిక అనీష్ రాష్ట్ర స్థాయిలో 461వ ర్యాంక్ సాధించాడు. అనీష్ నగరంలోని అభ్యాస స్కూల్‌లో పదోతరగతి వరకు, నారాయణ జూనియర్ కాలేజీలో ఇంటర్, అలాగే హైదరాబాద్‌లో బీటెక్ పూర్తి చేశాడు. అనీష్‌కు రాష్ట్రస్థాయిలో ర్యాంకు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నిత్య సమరం

భారీగా పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు





- డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేదని ధరలు పెంచిన వ్యాపారులు
- జూన్ ఆరంభం నుంచి ఒకేసారి పెరిగిన కూరగాయల ధరలు
- బియ్యం, పప్పులు, నూనెలతో పాటు పెరిగిన ఇతర వస్తువులు
- కొనుగోలు చేసేందుకు జంకుతున్న జిల్లాలోని కొనుగోదారులు
- చుక్కలనంటుతున్న ధరలతో బెంబేలెత్తుతున్న సామాన్యులు

జిల్లాలో కూరగాయల ధరలు ఇలా..

కూరగాయలు	కిలో
టమాటా	రూ.60
మిర్చి	రూ.80
ఆలుగడ్డ	రూ.40
బెండకాయ	రూ.60
గోరుచిక్కుడు	రూ.60
దొండకాయ	రూ.50
గోబిపువ్వు	రూ.80
వంకాయ	రూ.50
బీట్‌రూట్	రూ.60
క్యారెట్	రూ.60
గోపిగడ్డ	రూ.50
సోరకాయ	రూ.40
కొత్తిమీర	రూ.200
అల్లం	రూ.200
ఎల్లిగడ్డలు	రూ.180
ఉల్లిగడ్డ	రూ.50

నిజామాబాద్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లా ప్రజలకు జూన్ నెల చుక్కలను చూపిస్తోంది. నిత్యావసర సరుకుల ధరలు నింగినంటుతున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న రేట్లు పేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారుతున్నాయి. మార్కెట్‌లో మండిపోతున్న ధరలను చూసి ప్రజలు కొనుగోలు చేయడానికి జంకుతున్నారు. కూరగాయల ధరలు ఒకేసారి పెరగడంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. తప్పని సరి పరిస్థితుల్లో కొనుగోళ్లను చేస్తున్నారు. వర్షాకాలం ఆరంభమైనా ఇప్పటికీ తగినంత దిగుబడి లేకపోవడంతో ఇతర జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి తీసుకువస్తున్నారు. కూరగాయలతో పాటు బియ్యం ధర కూడా భారీగా పెరగడంతో సగటు జీవులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

జూన్‌లో భారీ ఖర్చు

జిల్లాలో జూన్ నెల అందరిపై భారం మోపుతోంది. రైతులు వ్యవసాయానికి సిద్ధపడటంతో పాటు విత్తనాలు, ఎరువుల కోసం భారీగా పెట్టుబడులను పెడుతున్నారు. వర్షాలు పూర్తిస్థాయిలో ఆరంభం కాకున్నా పంటల సాగును మొదలు పెట్టారు. మొక్కజొన్న, పసుపు, సోయా, వరి సాగు కొనసాగిస్తున్నారు. వీటితో పాటు కొంత మంది రైతులు కూరగాయల సాగును చేస్తున్నారు. పంటలు వేయడంతో పాటు పిల్లల్ని పాఠశాలలకు, కళాశాలలకు పంపించేందుకు పెద్ద ఎత్తున డబ్బులను ఖర్చు చేస్తున్నారు. తమ దగ్గర ఉన్న నిల్వలతో పాటు రుణాలు తీసుకొని తమ పిల్లలను పాఠశాలలకు పంపిస్తున్నారు.

పెరిగిన నిత్యావసర వస్తువులు

గడిచిన కొన్ని రోజులుగా నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. జిల్లాలో కూరగాయల సాగు 10వేల ఎకరాల వరకు కొనసాగుతోంది. ఏప్రిల్, మే నెలల్లో మండు వేసవిలో కూడా కూరగాయల ధరలు తక్కువగా ఉండేది. జూన్ ఆరంభం నుంచి ఎల్లిగడ్డ నుంచి ఉల్లిగడ్డ వరకు ధరలు పెరిగాయి. పచ్చిమిర్చి నుంచి టమాటా వరకు ఒకేసారి 20 నుంచి 50 శాతం వరకు ధరలు పెరగడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెలలో ఉల్లిగడ్డ ధరలు కిలోకు 20 రూపాయల వరకు ఉండగా ప్రస్తుతం 40 రూపాయల వరకు అమ్మకాలు చేస్తున్నారు. టమాటాలు కిలో 20 నుంచి 30 రూపాయలు ఉండగా ప్రస్తుతం 50 రూపాయలకు అమ్ముతున్నారు. మిర్చీ హోల్‌సెల్‌లో 40 నుంచి 50 రూపాయలకు కిలో అమ్మకాలు చేయగా ప్రస్తుతం 80 రూపాయలకు అమ్ముతున్నారు. ఆకు కూరలు కూడా గతంలో 50 కిలో ఉండగా ప్రస్తుతం 80 నుంచి కిలో రూ.100 అమ్ముతున్నారు. ఆలుగడ్డలు గత నెలలో 30 రూపాయలు ఉండగా ప్రస్తుతం కిలో 40 రూపాయలు అయ్యింది. బెండకాయలు కిలో 40 నుంచి 50 రూపాయలు గత నెలలో ఉండగా ప్రస్తుతం 60 నుంచి 70 రూపాయలకు అమ్మకాలు చేస్తున్నారు. గోరుచిక్కుడు 60 రూపాయలకు కిలో అమ్మగా, దొండకాలు 50 రూపాయలు, గోబిపువ్వు 80, వంకాయలు 60, బీట్‌రూట్ 60, క్యారెట్ 60, గోపిగడ్డ 50 రూపాయలకు అమ్మకాలు చేస్తున్నారు. సోరకాయ ధరలు కూడా భారీగా పెరిగాయి. గతంలో 15 నుంచి 20 రూపాయలకు దొరికిన సోరకాయ ప్రస్తుతం 30 నుంచి 40 రూపాయలకు అమ్మకాలు చేస్తున్నారు. కొత్తిమీర గత నెలలో కిలో 120 నుంచి 140 వరకు దొరకగా ప్రస్తుతం 200 నుంచి 220 మధ్యల అమ్మకాలు చేస్తున్నారు. అల్లం కిలో గతంలో 120 నుంచి 160 మధ్యలో ఉండగా ప్రస్తుతం 160 నుంచి 200 మధ్య అమ్మకాలను చేస్తున్నారు. ఎల్లిపాయలు కిలో 126 నుంచి 180 మధ్యన అమ్ముతున్నారు. చామగడ్డ, దోసకాయ కిలో 40 నుంచి 60 మధ్య అమ్మకాలు చేస్తున్నారు. కూరగాయలు గతంలో జిల్లాతో పాటు నిర్మల్, కామారెడ్డి, జగిత్యాల జిల్లా నుంచి జిల్లాకు వచ్చేది. ప్రస్తుతం ఆ జిల్లాలో కూడా తక్కువగా ఉండటంతో ఇతర జిల్లాల నుంచి కొనుగోలు చేస్తున్నారు. వీటితో పాటు మహారాష్ట్రలోని నాందేడ్, పర్భని, యావత్ మహాల్, అమరావతి నుంచి కూరగాయలను తీసుకువచ్చి అమ్మకాలు చేస్తున్నారు.

బియ్యం ధరలు ఇలా..

జిల్లాలో రెండు నెలల క్రితం బీపీటీ 5వేల నుంచి 6వేల మధ్య ఉండగా ప్రస్తుతం పాతవి 7వేల వరకు అమ్మకాలు చేస్తున్నారు. హెచ్‌ఎంటీ 5,800లు ఉండగా ప్రస్తుతం 6,200లకు అమ్మకాలు చేస్తున్నారు. జైశ్రీరాం పాతవి 7,400ల నుంచి 8వేల వరకు క్వింటాలు అమ్ముతున్నారు. బియ్యం అన్ని రకాలపై 10 నుంచి 20 శాతం వరకు ధరలు పెరిగాయి. వీటితో పాటు చింతపండు, పప్పుల ధరలు కూడా భారీగా పెరిగాయి. నూనె ధరలు కూడా కొద్దిమొత్తంలో పెరిగాయి. సన్నరకం ధాన్యం జిల్లాలో భారీగానే పండిన ధాన్యం కొనుగోలు సమయంలో తక్కువగా ఉండగా ప్రస్తుతం ఈ ధరలు ఎక్కువ మొత్తంలో పెరగడం వల్ల వినియోగదారులపై అధిక మొత్తంలో భారం పడుతుంది. ఒకేసారి అన్ని ధరలు పెరగడంతో వినియోగదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై దృష్టిపెట్టి ధరలు తగ్గే విధంగా చూడాలని కోరుతున్నారు.

కూరగాయల ధరలు భారీగా పెరిగాయి...

● నవీన్, కొనుగోలుదారుడు, వినాయక్‌నగర్



కూరగాయల ధరలు అమాంతం పెరిగాయి. గత నెలలో అన్ని రకాల కూరగాయలు తక్కువ ధరకే దొరికాయి. గత నెలలో కూరగాయల ధరల కంటే 20 నుంచి 50 శాతం వరకు ధరలు ఎక్కువ అయ్యాయి. ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, అల్లంకు ఊహించని రీతిలో ధరలు ఎక్కువ అయ్యాయి. దొరకడం లేదని ధరలు పెంచి అమ్ముతున్నారు. అధికారులు దృష్టి పెట్టి తక్కువ ధరకు అమ్మకాలను చేయాలి.

మార్కెట్‌లో కూరగాయలు దొరకడం లేదు..

● సతీష్, వ్యాపారి, నిజామాబాద్



గంజి మార్కెట్‌లో కూరగాయలు లేవు. ఇతర రాష్ట్రాల నుంచి దిగుబడి అంతంత మాత్రంగానే ఉంది. వర్షాకాలం కావడంతో అక్కడ కూడా పంటలు లేక సరఫరా తగ్గింది. డిమాండ్‌కు సరిపడా ఉల్లి లేకపోవడంతో ధరలు భారీగా పెరిగాయి. గతంలో జిల్లాలో ఎక్కువగా ఉల్లి పండిస్తే ధరలు తక్కువగా ఉండేది. ప్రస్తుతం ఇతర ప్రాంతాల నుంచి తీసుకురావడంతో ధరలు ఎక్కువయ్యాయి.

'ధరణి' పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ అర్బన్, జూన్ 14: ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర భూ పరిపాలన విభాగం ప్రధాన కమిషనర్ నవీన్‌మిట్టల్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణిలో భూ సంబంధిత అంశాలపై దరఖాస్తుదారులు సమర్పించిన అర్జీలపై చేపట్టిన చర్యలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లతో సమావేశమై కీలక సూచనలు చేశారు. ధరణిలో వివిధ మ్యాడ్యుల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తక్షణమే పరిశీలిస్తూ యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. దరఖాస్తులకు సంబంధించి ఇప్పటికే క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తయిన వాటిని మూడు నాలుగు రోజుల్లో పరిష్కరించాలని ఏ ఒక్క దర ఖాస్తు కూడా పెండింగ్‌లో లేకుండా వారం వ్యవధిలో అన్నింటిని పరిష్కరించాలని స్పష్టమైన గడువు విధించారు. బోధన్ తహసీల్దార్ కార్యాలయం పరిధిలో ఎక్కువ సంఖ్యలో ధరణి దరఖాస్తులు అపరిష్కృతంగా ఉన్నాయని సత్వరమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్‌డీవో,తహసీల్దార్‌లకు కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాతో ముడిపడిన అర్జీలను కూడా వెంటవెంటనే పరిష్కరించాలన్నారు. అర్జీలపై చేపట్టిన చర్యల గురించి దరఖాస్తుదారునికి వివరాలు తెలియజేయడంతో పాటు వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. వీసీలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, ఆర్ డీవోలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, రాజేశ్వర్, ఏవో ప్రశాంత్, తహసీల్దార్లు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

గ్రామ పంచాయతీలో నిధుల లేమి!



- గ్రామపంచాయతీలను వేధిస్తున్న నిధుల కొరత
- ఐదు నెలలుగా మంజూరు కాని నిధులు
- గాడితప్పిన గ్రామపంచాయతీల పాలన

భీమ్‌గల్‌రూరల్, జూన్ 14: జిల్లాలోని గ్రామపంచాయతీలు నిధుల లేమితో ఇబ్బందులు పడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుంచి నిధులు రాకపోవడంతో పంచాయతీల్లో కార్మికులకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. ఇటీవల కొత్తగా పంచాయతీలుగా ఏర్పడ్డ తండాల్లో అయితే ట్రాక్టర్ల కిస్తీలుకట్టే పరిస్థితి కూడా లేదు. మరోవైపు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వక పంచాయతీ కార్మికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పనులు అతంత మాత్రంగా జరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నిధులు లేక పంచా యతీ కార్యదర్శులు పాలనను గాలికొదిలేశారు. ప్రత్యేకాధికారులు చేతులెత్తేశారు.

బ్లీచింగ్ స్ప్రే కూడా కష్టమే..

వచ్చేది వానాకాలం పంచాయతీల్లో దోమల బెడద లేకుండా చేయడానికి కనీసం వీధులో బ్లీచింగ్ చల్లడానికి కూడా పంచాయతీల్లో చి ల్లిగవ్వకూడా లేదని ప్రత్యే కాధికారులు వాపోతున్నారు. ని ధ ు ల ు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు జీపీల వైపుకూడా తిరిగి చూడడం లేదు. మండలంలో దాదాపు మూడు వంతుల పంచాయతీల్లో జనరల్ ఫండ్ 10 వేలు కూడా లేకపోవడంతో సదురు బిల్లులు చెల్లించలేక పంచాయతీ కార్మికులు చేతులెత్తేశారు. ఇదివరకు సర్పంచ్‌లు కొద్దో గొప్పో ఇంటిపన్నులు వసూలు చేయించేవారు. ప్రస్తుతం వారి పదవీ కాలం ముగియడంతో కనీసం 50 శాతం కూడా వసూలు కావడం లేదు. మండలంలోని 27 గ్రామపంచాయతీల పరిధిలో నిధులలేమి కొట్టచ్చినట్లు కనిపిస్తోంది.

ఉన్నతాధికారులకు నివేదించాం : గంగమోహన్, ఎంపీవో



గత ఏడాది జూలై నుంచి రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు రాలేదు. కేంద్ర ప్రభుత్వ వాటా ఆడపాదడపా వస్తుంది. 27 గ్రామ పంచాయతీల్లో నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నాం. నిధలు వస్తేనే పనులు చేయడానికి వీలుంటుంది. ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేధించాం.

అటవీ అధికారులపై తండా వాసుల దాడి



● అధికారులపై దాడికి పాల్పడుతున్న తండావాసులు

● దాడిలో గాయపడిన అధికారులు

- పోడు సాగును అడ్డుకునేందుకు వెళ్లిన అధికారులు
- తండా వాసుల దాడిలో ఇద్దరికి తీవ్ర గాయాలు
- 30 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు
- దాడిని ఖండించిన అటవీశాఖ అధికారుల సంఘం

మోపాల్/సుభాష్‌నగర్, జూన్ 14: జిల్లాలోని మంచిప్ప అటవీ ప్రాంతంలో అటవీశాఖ అధికారులపై దాడి సంచలనంగా మారింది. కాల్పోల్ గ్రామ అటవీ ప్రాంతంలో అటవీ శాఖకు సంబంధించిన భూమిని చదును చేస్తున్నారన్న సమాచారంతో అడ్డుకోవడానికి వెళ్లిన అధికారులపై తండావాసులు ఎదురుతిరిగారు. దాడులకు పాల్పడ్డారు. దీంతో రేంజ్ అధికారితో పాటు సెక్షన్ అధికారికి గాయాలు కాగా ఇతరులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ దాడిపై అటవీశాఖ అధికారులు మోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా తండావాసులపై కేసులను నమోదు చేశారు.

ఘటన వివరాలు ఇలా..

జిల్లాలోని మంచిప్ప అటవీ ప్రాంతంలోని కాల్పోల్ గ్రామం పరిధిలో శుక్రవారం ఉదయం అటవీ భూమిని చదును చేస్తున్నారన్న సమాచారం ఆధారంగా రేంజ్ ఆఫీసర్ రాధిక తన టీమ్‌తో ట్రాక్టర్‌ను సీజ్ చేయడానికి వెళ్లారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగించి అటవీ భూమిలో సాగు చేస్తే కేసులు అవుతాయని చెప్పినా.. వారు పట్టించుకోలేదు. పైగా తండా వాసులు ఫారెస్టు రేంజ్ ఆఫీసర్‌తో పాటు సిబ్బందిపై ఒక్కసారిగా దాడి చేశారు. కర్రలు, రాళ్లతో కొట్టడం వల్ల రేంజ్ ఆఫీసర్ రాధికకు, సెక్షన్ ఆఫీసర్ సాయికృష్ణ, బీట్ ఆఫీసర్లు ప్రగతి, ప్రసాద్, లింబాద్రిలకు గాయాలయ్యాయి. రేంజ్ ఆఫీసర్ రాధికకు ఎడమ చేయి ఫ్యాక్చర్ అవగా, సెక్షన్ ఆఫీసర్ సాయికృష్ణకు ఎడమచేయి విరిగింది. దీంతో అటవీ అధికారులు మోపాల్ పోలీస్ స్టేషన్‌లో తండా వాసులపై ఫిర్యాదు చేశారు. పరిశీలించిన పోలీసులు దాడి చేసిన సుమారు 30 మందిపై కేసులు నమోదు చేశారు. గాయాలైన అటవీశాఖ అధికారులు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

భూములను ఆక్రమించవద్దని పలుమార్లు అధికారుల హెచ్చరికలు

మంచిప్ప ప్రాంతంలో అటవీ భూమిలో తండా వాసులు భూమిని చదును చేస్తున్నారన్న సమాచారంతో గతంలోనే పలు దఫాలు వెళ్లి భూమిని చదును చేయవద్దని కోరారు. అటవీ భూమిలో పోడు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయినా వాటిని పట్టించుకోకుండా ప్రతిరోజూ కొంత మొత్తంలో భూమిని చదును చేస్తున్నారు.

అడ్డుకుంటే దాడిచేస్తామని బెదిరింపులు

అటవీ భూమిల్లో ఆక్రమణకు పాల్పడవద్దని తండావాసులను అడ్డుకుంటే దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారని అటవీ శాఖ అధికారులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతానికి అటవీ శాఖ అధికారులు వస్తే దాడులు చేస్తామని బెదిరిస్తున్నట్లు రేంజ్ ఆఫీసర్ రాధితో పాటు సిబ్బంది తెలిపారు. 20 రోజుల నుంచి కాల్పోల్ పరిధిలోని అటవీ శాఖ భాగాన్ని పరిశీలిస్తున్నామని కొందరు చదును చేస్తున్నట్లు దృష్టికి రావడంతో కేసులు కూడా నమోదు చేశామన్నారు.

అధికారుల ఫోన్లు లాక్కున్న తండా వాసులు

అటవీ ప్రాంతాన్ని చదును చేయడాన్ని అడ్డుకోవడానికి వెళ్లిన ఫారెస్టు అధికారులపై దాడి చేయడంతో పాటు వారి సెల్‌ఫోన్‌లను లాక్కున్నారు. ఇష్టారీతిన కొట్టడంతో పాటు దాడి దృష్యాలను చిత్రీకరిస్తున్న మొబైల్ ఫోన్‌లను రేంజ్ ఆఫీసర్ రాధిక ఫోన్‌తో పాటు ఇద్దరు సిబ్బంది ఫోన్‌లను కూడా తీసుకున్నారు. తర్వాత ఇద్దరి ఫోన్‌లను తిరిగి ఇచ్చేసినా ఎఫ్‌ఆర్‌వో ఫోన్‌ను తిరిగి ఇవ్వకపోవడంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది.

మహిళ అని కూడా చూడకుండా దాడి..

: రాధిక, ఎఫ్‌ఆర్‌వో

ఫారెస్టు భూమిని ఆక్రమించారని అడ్డుకోవడానికి వెళితే దాడులు చేశారు. కిందపడిన ఇష్టారీతిన తన్నుకుంటూ కర్రలతో, రాళ్లతో దాడి చేశారు. ట్రాక్టర్లతో చదును చేస్తుండగా పట్టుకోవడంతో దాడికి పాల్పడ్డారు. మహిళ అని కూడా చూడకుండా నాపై దాడి చేశారు.

అధికారులపై దాడులను ఖండిస్తున్నాం..

: రవిమోహన్‌భట్, అటవీశాఖ అధికారుల సంఘం నేత

మంచిప్ప కాల్పోల్ అటవీ ప్రాంతంలో అధికారులపై జరిగిన దాడిని రాష్ట్ర రేంజ్ అధికారుల సంఘం నేతలు ఖండించారు. ఇలాంటి దాడులు చేయడం ఆపివేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవిమోహన్‌భట్ కోరారు. ప్రభుత్వం సరైన చర్యలు చేపట్టడంతో పాటు దాడులు జరుగకుండా చూడాలని కోరారు. ఈ దాడులపై జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బెరం క్వా పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,మన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో నేదైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 26-06-2024, వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం. 1-10-85, 1 వ అంతస్తు, దేవి లాకీస్ X రోడ్, నిఖిలసాయి హోటల్ ఎదురుగా నిజామాబాద్ -111

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
KMRD2PJ2312020003	CHAKALI SHEKAR	BODHNPJ2312200004	PODDERA SAIKRISHNA
BODHNPJ2312020006	GANGAMANI GURRALA	BODHNPJ2312200024	OLLEPU SAI KUMAR
BODHNPJ2309040008	SHAIK HYMED	KMRD2PJ2312270002	TINETI MOHAN REDDY
BODHNPJ2312060021	FAREEDA BEGUM	BODHNPJ2312270005	TANVEER ALI
NIZBRPJ2312130003	SANTHOSI KUMARI RANGANAVENI	NIZBRPJ2312280006	LALI KALYAN BABU
		BODHNPJ2312280016	ATHIKURI MAHESH
BODHNPJ2312160001	DINESH KANAGALA	NIZBRPJ2312300001	SRINIVAS JINDAM
NIZBRPJ2312190001	THADEPU SURESH		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ యం.అశోక్ కుమార్ సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 15.06.2024
స్థలం: నిజామాబాద్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
శాంతి 70 - నారాయణగూడ 9.00pm
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30

HIT HIT SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
SHRAY MOTION PICTURES THRO PARAMJYOTHI FILMS

పేకాట స్థావరంపై దాడి

రెంజల్,జూన్14: మండలంలోని కందకుర్తి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు శుక్రవారం రెంజల్ ఎస్‌ఐ సాయన్న ఆధ్వర్యంలో దాడి చేశారు. పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి 23,620రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ సాయన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. పేకాట ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'మహేష్‌కుమార్‌కు పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి'

నందిపేట, జూన్14: మండలంలోని చౌడమ్మ కొండూర్ గ్రామంలో ఉన్న చాముండేశ్వరీ ఆలయంలో శుక్రవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూజలు చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు తెలంగాణ పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతూ ఆలయంలో అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. పీసీఈ అధ్యక్ష పదవిలో వచ్చి ఆయన చౌడేశ్వరీ ఆలయంలో మొక్కులు తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ సామల దేవిదాస్ గౌడ్, మండల కార్యదర్శి బి రాజేశ్వర్, గ్రామశాఖ అధ్యక్షులు మేతరి గంగ సాయిలు, నాయకులు జి జీవన్, రవి, సంజీవ్, వెంకట రమణ తదితరులు ఉన్నారు.

ధర్పల్లిలో ఆరోగ్యమేళాకు విశేష స్పందన

దర్పల్లి, జూన్ 14: మండల కేంద్రంలోగల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరానికి శుక్రవారం విశేషస్పందన లభించింది. జిల్లా కేంద్రం నుంచి వచ్చిన ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్ వైద్యులు రోగులకు చికిత్సను అందజేశారు. ఈ సందర్భంగా 146 మందికి పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సుశాంత్‌రెడ్డి, ఈఎన్‌టీ వైద్యులు శిల్ప, ఆర్థోపెడిక్ సర్జన్ పరీక్షిత్, సిబ్బంది పాల్గొన్నారు.

కోటగిరిలో ఆరోగ్య శిబిరం

కోటగిరి,జూన్14: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహించారు. వైద్యురాలు శ్రీలత ఆధ్వర్యంలో ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. 25మంది మహిళలు, 32 మంది పురుషులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం హెగ్డోలి గ్రామంలో కాలం చెల్లిన మందులు తీసుకున్న మహిళ ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు అర్చన, సుప్రియ, హెల్త్‌సూపర్‌వైజర్ గోవర్ధన్, జ్యోతి, సుభాషిణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

వర్ని,జూన్14: వర్ని మండల కేంద్రంలో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. మహిళా సంఘాల సభ్యులతో కుట్టించిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీపీఎం రాజయ్య, ఏపీఎం ప్రసాద్, సీసీలు ఫూల్‌సింగ్, తుకారాం, రమేష్ పాల్గొన్నారు.

నేడు నందిపేట, మాక్లూర్ మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నందిపేట, జూన్14: నందిపేట, మక్లూర్ మండలాల పరిధిలో ఉన్న 33/11 కేవీ సబ్ స్టేషన్‌ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని నందిపేట డివిజన్ ట్రాన్స్‌కో ఏడీ ఎం అశోక్ తెలిపారు. సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 3గంటల నుంచి మధ్యాహ్న 7గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ చెప్పారు. దీనికి నందిపేట, మాక్లూర్ మండలాల పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారులు సహకరించాలని నందిపేట ట్రాన్స్‌కో ఏడీఈ ఎం అశోక్ కోరారు.

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.45
సంధ్య్ కాంప్లెక్స్ - పంజాగుట్ట 10.40am
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.45pm
అభిరామ్ మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.30pm
విజయలక్ష్మీ - ఎల్.బి.నగర్ 4.30pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00am
SANTOSH ENTERTAINMENTS 9553374555 / 8121666662

SUPER HIT నేడే చూడండి
యూత్ జనరేషన్ కు సరికొత్త కంటెంట్
ఇది పక్కా మీ సినిమా




గలేరియా - పంజాగుట్ట 11.00am
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 11.00am
AAVISHKAR MOVIES CREATIONS 7330891221

SUPER HIT నేడే చూడండి



ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.20am
పివిఆర్ - ఎర్రమంజిల్ 4.40pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.15am
PVR ఎస్2 70ఎంఎం ఎ/సి - వరంగల్

SUPER HIT నేడే చూడండి



ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
గలేరియా - పంజాగుట్ట 1.55pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 5.00pm
పివిఆర్ - ముసారాంబాగ్ 5.00pm
అట్రియమ్ - గచ్చిబౌలి 7.25pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm
సినీపోలిస్ మాల్ - ఉప్పల్ 2.40pm
సినీస్క్వేర్ - ఉప్పల్ 1.20pm
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 6.30pm
జిపి సినిమాస్ - చందానగర్ 4.50pm
సినీ పోలిస్ - కొంపల్లి 11.00am
జెబిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.35pm
PVR ఎస్2 ఎ/సి - వరంగల్
సినీమ్యాక్స్ 70 ఎంఎం - వికారాబాద్

SUPER DUPER BLOCK BUSTER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,6.30
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,6.15
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,6.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,2.15,6.15,9.15
శ్రీవసంత 70 - కర్మ 11.30,6.30
తారక్ 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
వరంగల్
ఖమ్మం
కరీంనగర్
నిజామాబాద్
మహబూబ్‌నగర్
నల్గొండ
ఆదిలాబాద్
మెదక్
రంగారెడ్డి
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.30,9.30
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 2.30,9.15
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.00,6.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

మహిళ మెడలో నుంచి గొలుసు చోరీ

డిచ్‌పల్లి, జూన్ 14 :కిరాణ దుకాణంలో ఉన్న మహిళ మెడలో నుంచి ఇద్దరు దుండగులు శుక్రవారం పుస్తెల తాడును ఎత్తుకె ళ్లినట్లు డిచ్‌పల్లి ఎస్‌ఐ తెలిపారు. మొగుళ్ల వినోద అనే మహిళ ధర్మారం (బీ) గ్రామంలో తన కిరాణ దుకాణంలో ఉండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు రూ.50 ఇచ్చి సిగరేట్ కావాలని అడిగారు. ఆమె మిగిలిన చిల్లర ఇస్తుండగా మెడలో ఉన్న 3 తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని పారిపోయారని డిచ్‌పల్లి ఎస్.ఐ వివరించారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సారంగపూర్ ఆలయ హుండీ లెక్కింపు

నిజామాబాద్ అర్బన్, జూన్ 14:నగర శివారులోని సారంగపూర్ హనుమాన్ ఆలయ హుండీని శుక్రవారం దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ సుప్రియ, ఏవో వేణు తదితరుల ఆధ్వర్యంలో లెక్కించారు. మొత్తం 61,290 రూపాయల ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. నోట్ల రూపంలో 59,120 రూపాయలు, నాణెల రూపంలో 2,170 రూపాయలు హుండీ ద్వారా వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శశికుమార్, ప్రశాంత్, నాగరాజు భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ఇందల్వాయి, జూన్ 14:ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. ఇందల్వాయి మండలంలోని చంద్రయాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు సకాలంలో అందజేసి విద్యాభ్యాసం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ అధ్యాపకులచే నాణ్యమైన విద్య అందింపబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాలు, దుస్తులు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత గంగాదాస్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సంజీవ్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీధర్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య విద్యార్థులకు బంగారు పతకాలు

పెద్దబజార్, జూన్ 14 :పదవతరగతి, ఇంటర్, ఎంసెట్,నీట్, పీజీ, ఐటిఐ, జేఈఈ మేయిన్స్ అడ్వాన్స్‌లలో అత్యంత ప్రతిభ కనబర్చి నఆర్యవైశ్య విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 30న బంగారు పతకాలు అందజేస్తున్నట్లు ఆర్యవైశ్య అఫిషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జగదీష్ తెలిపారు. ఈనెల 30లోపల దరకాస్తులు చేసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులు జిల్లా కేంద్రానికి చెందిన వారై ఉండాలన్నారు. వచ్చే సమయంలో తమతో 2పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్‌కార్డు, అన్ని జిరాక్స్ కాపీలు తీసుకుని రావాలన్నారు. వివరాలకు సెల్.9290095825సంప్రదించాలని కోరారు.

నేడు నగరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సుభాష్‌నగర్, జూన్ 14: నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నగర ఏడీఈలు చంద్రశేఖర్, తోటరాజశేఖర్, వీరేశంలు తెలిపారు. నగరంలోని పవర్‌హౌజ్, తిలక్‌గార్డెన్, దుబ్బ, మిర్చికంపౌండ్, వినాయక్‌నగర్, బోర్గాం, న్యాకలెక్టరేట్ కార్యాలయం, ముబారక్‌నగర్, సుభాష్‌నగర్, అర్సపల్లి, మిర్చికంపౌండ్, హౌజింగ్‌బోర్డు, గూపన్‌పల్లి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని అన్నారు. ఉదయం 8 నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని

'వసూళ్లకు పాల్పడుతున్న వారిని తరిమికొట్టండి'

నిజామాబాద్ అర్బన్, జూన్ 14:నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలో ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపారులు, ప్రభుత్వ హాస్టల్ వార్డెన్‌ల దగ్గర పీడీఎస్‌యు పేరుతో బ్లాక్‌మెయిల్ చేస్తూ అక్రమ ఆర్థిక వసూళ్లకు పాల్పడుతున్న బీర్కూర్ మండలానికి చెందిన బాల్‌రాజ్‌ను తరిమికొట్టాలని పీడీఎస్‌యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్‌లు తెలిపారు. గత కొద్దికాలంగా పీడీఎస్‌యుకు ఎలాంటి సంబంధం లేకుండా పీడీఎస్‌యు పేరుతో వసూళ్లకు పాల్పడుతూ ఫోన్‌లు చేస్తూ బ్లాక్‌మెయిల్ చేస్తున్న బాల్‌రాజ్ అనే వ్యక్తికి పీడీఎస్‌యుకు ఎలాంటి సంబంధం లేదని ఇలాంటి తప్పుడు మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

మోర్తాడ్, జూన్14: మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, వీడీసీ చైర్మన్ జక్కం అశోక్‌లు పంపిణీ చేశారు. పాఠశాలలో ఎలాంటి సదుపాయాలు కావాలన్నా తమ దృష్టికి తీసుకురావాలని వీడీసీ అధ్యక్షుడు జక్కం అశోక్ అన్నారు. ఉపాధ్యాయులు సరోజదేవి, శైలజ, రాజేందర్, అశోక్, పుప్పాల రాజ్‌విఠల్, పడపటి అంజేశ్వర్, హరీష్‌గౌడ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

ముప్కాల్, జూన్14:ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పి.శ్రీనివాస్ అనారోగ్యంతో గత కొంత కాలం బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. బాల్కొండ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ శుక్ర వారం చికిత్స నిమిత్తం రూ.2లక్షల 60వేల ఎల్‌వోసీని శ్రీనివాస్ కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌వోసీని అందజేసిన సునీల్‌కుమార్‌కు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మిషన్ భగీరథ ఇంటింటి సర్వే

ముప్కాల్, జూన్14: ముప్కాల్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను శుక్రవారం డీఎల్‌పీవో శివరామకృష్ణ తనిఖీ చేశారు. జిల్లా మిషన్ భగీరథ నీటి సరఫరాపై సర్వే చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో భరత్ చంద్ర, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు గొంతువాపు వ్యాధి నిరోధక టీకాలు

మాక్లూర్, జూన్ 14:మండలంలోని మదన్‌పల్లి క్యాంప్ మదన్‌పల్లి గ్రామాల్లో పశు వైద్య ఆధ్వర్యంలో శుక్రవారం పశువులకు గొంతువాపు, జబ్బవాపు టీకాలను వేసినట్లు పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌దేశ్ పాండే తెలిపారు. పశువులకు గొంత వాపు టీకాలను వేయించేలా చూడాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్య క్రమంలో డాక్టర్ ఉమమసాహెర్, సిబ్బంది వినత, గంగాజమున, షైమద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

మాక్లూర్, జూన్ 14:మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నాపూర్, మామిడిపల్లి గ్రామాల్లోని పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పాఠ్యపుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో జరిగే పనులను ఆయన పర్యవేక్షించారు. ఆయన వెంట ఎంపీడీవో క్రాంతి, ఎంపీవో శ్రీనివాస్, ఎంపీటీసీ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

మాక్లూర్, జూన్ 14: ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 15రోజులు గడుస్తున్నా పంటల ప్రణాళికను ప్రకటించలేదని, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రైతాంగ సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని, సర్కారు విఫలమైందని, రైతు బంధు, రుణమాఫీ వాగ్దానాలు ఇంత వరకు అమలు పర్చలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రంలో తెలిపారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ ప్రధానకార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, నాయకులు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం

ధర్మారంలో శిబిరం ప్రారంభించిన డీఎంహెచ్‌వో

డిచ్‌పల్లి,జూన్ 14: రక్తదానం ద్వార ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం ఎంతో దోహదం చేస్తుందని యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ధర్మారం(బి) సూర్య ఆరోగ్యసంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం డీఎంహెచ్‌వో ప్రారంభించారు. 42యూనిట్ల రక్తాన్ని గ్రామ యువకులు స్వచ్ఛందంగా ఇచ్చారు. రాథోడ్ మాట్లాడుతూ.. యువత రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని అత్యవసర పరిస్థితులు ఉన్న రోగులకు, గర్భిణీ స్త్రీలకు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారి ప్రాణాలు కాపాడేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. చెడు కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, అధిక బరువుల నియంత్రణకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య ఆరోగ్య సంస్థ చైర్మన్ ఉదయ సూర్యభగవన్, సంస్థ ప్రతినిధులు రామకృష్ణ, నాగేశ్వరరావు, రాజేందర్ కుమార్, విక్రమ్, ప్రశాంత్, వినోద్, సుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వాసుబాబు, బర్దిపూర్ విండో చైర్మన్ రామకృష్ణ, గ్రామ యువకులు పాల్గొన్నారు. రక్తదానంలో పాల్గొన్న యువకులను డీఎంహెచ్‌వో, ప్రజాప్రతినిధులు అభినందించారు.



ధర్మారంలో రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో తుకారం రాథోడ్

మిషన్ భగీరథపై ఇంటింటి సర్వే

మద్నూర్, జూన్ 14 : మిషన్ భగీరథపై రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ పథకం ప్రారంభమై అయిదేళ్లయిన క్షేత్రస్థాయిలో సమస్యలు వెంటాడుతున్నాయి. పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అంతంత మాత్రంగానే సరఫరా అవుతుంది. కొన్ని గ్రామాల్లో నల్లాలు కూడా అమర్చలేదు. పైప్‌లైన్లు లీకేజీల మరమ్మతుల ఖర్చులను గ్రామ పంచాయితీదే. తాగునీటి సరఫరా లేని, అవాసాలు ప్రాంతాలు నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వేను ప్రారంభించింది.

● సర్వే ఇలా సాగనుంది

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 10 రోజుల పాటు గ్రామాల్లో ఇంటింటి సర్వే చేపట్టారు. సర్వేలో మిషన్ భగీరథ అధికారులకు భాగస్వామ్యం కల్పించలేదు. వారిని పక్కన పెట్టి ఎంపీడీవోలు, ఎంపీవోలు, గ్రామ కార్యదర్శులు, ఉపాధి ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఐకేపీ సిబ్బంది బాధ్యతలు అప్పగించి, శిక్షణ ఇచ్చి సర్వేకు పంపించారు. వారు ప్రతిరోజు 25 నుంచి 30 ఇండ్లను సర్వే చేసి వివరాలను సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సర్వేలో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ఉందా..? నీళ్ళు వస్తున్నాయా...? ఎన్ని రోజులకు ఒకసారి వస్తున్నాయి. వంద లీటర్లు వస్తున్నాయా... వచ్చే నీళ్ళు మిషన్ భగీరథ నీళ్ళ స్థానిక బోరు బావుల నీళ్ళ తదితర వివరాలు తెలుసుకుంటున్నారు. అలాగే యజమాని పేరు ఆధార్ సెల్ నెంబర్లతో కలిపి యాప్‌లోనమోదు చేస్తున్నారు. యజమాని ఫోటో ఇంటితో పాటు నల్ల ఫోటోను కూడా తీసి అప్‌లోడ్ చేస్తున్నారు. ఆ తరువాత యజమాని సెల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేస్తే ధ్రువీకరణ పూర్తవుతుంది.



మద్నూర్‌లో మిషన్ భగీరథపై సర్వే చేస్తున్న సిబ్బంది

● అన్నిరైట్ అన్నట్లుగా నమోదు

ఇంటింటా సర్వేకు వెళ్లిన సర్వే అధికారులకు ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభిస్తుంది. నీళ్ళు రావడం లేదని కొందరు వచ్చిన కొద్దిగానే వస్తున్నాయని మరికొందరు చెబుతున్నారు. ఇంకొందరు మిషన్ భగీరథ కనెక్షన్ ఉన్న స్థానికంగా ఉన్న బోర్లు, బావుల ద్వారానే నీరు సరఫరా అవుతుంది అని అంటున్నారు. కాని సర్వే అధికారులు వాటిని పట్టించుకోకుండా నల్ల ఉంది. నీళ్ళు వస్తున్నాయి అని అన్ని రైట్ అన్నట్లుగా నమోదు చేస్తున్నారు.

బోర్గాం(పి) జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన డీఈవో



పాల్గొన్న డీఈవో

మోపాల్, జూన్ 14: బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ శుక్రవారం ఉదయం సందర్శించారు. పాఠశాలకు ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులు చెప్పిన పాఠాలను క్రమశిక్షణతో విని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు డీఈవో సూచించారు. ప్రార్థన సమయానికి డీఈవో పాఠశాలను సందర్శించడంతో పాఠశాల ఉపాధ్యాయులు అలర్ట్ అయ్యారు.

కరెంట్ షాక్‌కు గురైన నెమలికి చికిత్స

నందిపేట, జూన్14: మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో శుక్రవారం నెమలికి మండల పశు వైద్యాధికారి డాక్టర్ హన్మంత్ రెడ్డి చికిత్స చేశారు. ఉదయం మండలంలోని చింరాజ్‌పల్లి గ్రామ శివారులో లక్కంపల్లి ఎంపీటీసీ సభ్యులు సిరిగిరి శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి నెమలికి కరెంట్ షాక్ తగిలింది. దీంతో నెమలి కాలుకు తీవ్ర గాయమైంది. స్థానికుల సమాచారం మేరకు అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి సుధాకర్ నెమలి స్థానిక వెటర్నరీ ఆస్పత్రికి తీసుకువచ్చారు. గాయమైన కాలుకు మండల పశు వైద్యాధికారి డాక్టర్ హన్మంత్ రెడ్డి చికిత్స చేశారు. నెమలి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉండడంతో దానిని మాక్లూర్ మండలం చిన్నాపూర్ గ్రామ శివారులో ఉన్న అర్బన్ పార్క్‌లో వదిలినట్లు డిప్యూటీ రేంజ్ అధికారి సుధాకర్ తెలిపారు.

స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక

ఆర్మూర్‌రూరల్, జూన్14: మండలంలోని మగ్గిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి జాతీయస్థాయిలో ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎనిమిది మంది విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠ శాల హెచ్ఎం హరిత తెలిపారు. 9, 10తరగతులతో పాటు ఇంటర్మీడియట్ వరకు నాలుగేళ్ళ పాటు సంవత్సరానికి రూ.12వేల చొప్పున విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందుతుందన్నారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థినిలను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

క్షయవ్యాధి పట్ల అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న జిల్లా క్షయవ్యాధి నివారణ ప్రాజెక్టు అధికారి సంతోశ్

డిచ్‌పల్లి,జూన్ 14: క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులు అప్రమత్తంగా ఉండాలని వారికి ఆశ కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు కావల్సిన సన్నిహిత సంబంధాలు, ఉంచుకోవాలని క్రమం తప్పకుండా బీసీసీ వ్యాక్సిన్ రోగులకు ఇవ్వడంజరుగుతుందని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి సంతోశ్ కుమార్ అన్నారు. శుక్రవారం సీహెచ్‌లో ఆరోగ్య , ఆశా కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీ కార్యకర్తల సమావేశానికి సంతోశ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. 60ఏళ్లు నిండిన క్షయ వ్యాధిగ్రస్తులకు బీసీసీ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని, 18ఏళ్ల పైబడి పొగత్రాగడం అలవాటు ఉన్న వారు, టీబీ వ్యాధిగ్రస్తులతో సన్నిహిత సంబంధాలు ఉన్న వారి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తీర్ణాధికారి శంకర్ మాట్లాడుతూ.. ఆరోగ్య కార్యకర్తలందరు సర్వే వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందజేయాలని బీసీసీ టీకా కోసం ఎన్ని సెషన్స్ కావోలో తెలియజేయలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ కోఆర్డినేటర్ రవి కుమార్, పర్యవేక్షకురాలు స్రవంతి, ఆరోగ్య కార్యకర్తలు, పర్యవేక్షణ అధికారి అక్బర్ అలీ, పాల్గొన్నారు.

టీయూ వీసీ నియామకం మరింత ఆలస్యం !

డిచ్‌పల్లి,జూన్ 14:తెలంగాణ విశ్వవిద్యాలయానికి శాశ్వత వైస్ చాన్స్‌లర్ నియామకం మరింత ఆలస్యం కానున్నట్లు తెలుస్తుంది. మే 21 నాటికి తెలంగా వర్సిటీ వీసీ పదవి కాలం ముగిసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఎన్నికల నియామవళి ఉండటంతో శాశ్వత వీసీ నియామకం సాధ్యపడాలేదు. దీంతో ఇంచార్జ్ వీసీగా ఐఎఎస్ అధికారి సందీప్ సుల్తానియను ప్రభుత్వం నియమించింది. నూతన వీసీలను నియామించే ఈ నెల 15వ తేది వరకు నియామకం చేస్తామని ప్రభుత్వం హామీఇచ్చిన హామీ అమలు పర్చకపోవడంతో ఇంచార్జ్ వీసీగా సందీస్ సుల్తానియను మరింత కాలం పొడిగించే అవకాశం ఉందని వర్సిటీ ప్రొఫెసర్‌లు కొందరు పేర్కొం టున్నారు. ఉపకులపతి నియామకం కోసం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి నెల రోజులు అవుతున్న ఇంత వరకు కమిటీ సమావేశం జరగకపోవడం వీసీ నియామకానికి ఆలస్యం అయ్యే పరిస్థితి నెలకొంది. ఎన్నికల కోడు ముగిసినందున కమిటీ సమావేశాలు నిర్వహించుకొని తెలంగాణ వర్సిటీ కి శాశ్వత వీసీని నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వర్సిటీ అధ్యాపకులు కోరుతున్నారు. పాలక మండలిని నూతనం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కేర్ డిగ్రీ కళాశాల కోర్సులకు ఏఐసీటీఈ అనుమతి



మాట్లాడుతున్న కేర్ కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్

నిజామాబాద్ అర్బన్, జూన్ 14:జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులకు ఏఐసీటీఈ అనుమతి ఇచ్చిందని కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తెలిపారు. గత 19 సంవత్సరాల నుంచి నాణ్యమైన విద్యను అందిస్తున్న కేర్ డిగ్రీ కళాశాలకు బీబీఏ, బీసీఏ కోర్సులకు అను మతి ఇవ్వడం సంతోషకరమన్నారు. విద్యార్థులు ఇప్పుడు నిజామాబాద్ నగరంలో ఉండి బీబీఏ, బీసీఏ, డేటాసైన్స్, ఫుడ్‌టెక్నాలజీ లాంటి అత్యుత్తమైన కోర్సులను చేయవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాకు చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ బాలకృష్ణ సందేశ్, కొయ్యాడ శంకర్, సందీప్, విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'కరెంట్ కోతలు లేకుండా చూడాలి'

రెంజల్,జూన్14: గ్రామాలలో ఎటువంటి కరెంట్ కోతలు లేకుండా చూడాలని ట్రాన్స్‌కో ఎస్ఈ రవీందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు నీలా సబ్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా కరెంట్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని ఏఈ రాజలింగంను ఆదేశించారు. వర్షాకాలంలో కరెంట్ సమస్యలు అధికంగా ఉండకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసి కరెంట్ కోత లేకుండా చూడాలని, స్తంభాల వద్ద ఎటువంటి ముళ్ల కంపలు, చెట్ల కొమ్మలు వైర్లకు తగలకుండా చూసుకోవాలని అన్నారు. ఆపరేటర్లు అందుబాటులో ఉండి కరెంట్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ఆయన వెంట ట్రాన్స్‌కో ఏడీఈ బెనర్జీ, ఏఈ రాజలింగం లున్నారు.

విద్యార్థినికి విద్యాశాఖాధికారి అభినందన



మహతిని అభినందిస్తున్న డీఈవో

నిజామాబాద్ అర్బన్, జూన్ 14: నగరంలోని న్యాల్‌కల్ రోడ్‌లోగల ఆర్చిడ్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని మహతి సెంట్రల్ స్కాలర్‌షిప్ ఇన్ ఫైన్ ఆర్ట్స్ కూచిపూడి అండర్ జూనియర్ ఫెలోషిప్ స్కీమ్ సాధించినందుకు ఆమెను జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్‌వీ దుర్గాప్రసాద్ శుక్రవారం తన ఛాంబర్‌లో అభినందించారు. రాష్ట్రం నుంచి జాతీయ స్థాయిలో వేలాది మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనగా నగరానికి చెందిన మహతి మొదటి స్థానం సంపాదించినట్లు పాఠశాల కరస్పాండెంట్ అనుముల క్రాంతి తెలిపారు. ఈ సందర్భంగా మహతి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని డీఈవో అన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

పెద్దబజార్, ,జూన్ 14 :మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దండివెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని శివాజీనగర్‌లో గల లేబర్ కార్యాలయంలో కమీషనర్ యోహాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వాటర్‌సప్లయి, గార్డెన్స్ స్ట్రీట్‌లైట్స్, పారిశుద్య ఔట్‌సోర్సింగ్ జవాన్లకు 2021నుంచి 30శాతం పీఆర్‌సీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం, వరంగల్, రామగుండం, మొదలు మున్సిపాల్టీ కార్పొరేషన్లలో కనీస వేతనం రూ.19500 అమలు చేస్తున్నాయని అన్నారు. దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని లేడి యెడల సమ్మె నోటీసు ఇస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎల్‌టి నాయకులు యాదయ్య, శ్రీశైలం, అశోక్‌గౌడ్, సతీష్, మురళీ, హరీష్‌లు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

డిచ్‌పల్లి,జూన్ 14: మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకణాలను మండల వ్యవసాయ అధికారి రాంబాబు తనిఖీలు చేశారు. విత్తన దుకాణ దారులు, వ్యాపారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనల వివరాలు, రైతు ఫోన్ నంబరు, రైతు పేరు, గ్రామము వివరాలను ఖచ్చితంగా రిజిస్టార్ నమోదు చే యాలని ఆయన సూచించారు. ఈ పాస్ మిషన్ ద్వారనే అమ్మకాలు జరపాలని రైతులు కూడా కొనుగోళ్ల సమయంలో ఆధార్ కార్డు తప్పని సరిగా వెంట తీసుకురావలని సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రములోని మన గ్రోమోర్ ను ఏవో తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు రైతులు కొనుగోళ్లు చేయాలని సూచించారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన మేయర్

సుభాష్‌నగర్, జూన్ 14:నగరంలో జరుగుతున్న పారిశుధ్య పనులను నగర మేయర్ దండునీతూకిరణ్ పరిశీలించారు. నగరంలోని 22వ డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో శుక్రవారం పర్యటించారు. పారిశుధ్య పనులను పర్యవేక్షించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. విధిగా మురుగు కాల్వలను శుభ్రం చేయాలని ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరించాలని సూచించారు. వినాయక్‌నగర్‌లోగల అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించి ప్రజలకు అందిస్తున్న సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని కోరారు. జోన్-2 కార్యాలయంలో కార్మికుల హాజరుపట్టికను తనిఖీ చేసి విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సేవలు అందించాలని కోరారు.

పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

ఆర్మూర్‌టౌన్ , జూన్14: పట్టణంలోని ఒడ్డెరకాలనీలో ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కౌన్సిలర్ ఖాందేష్ సంగీత శుక్రవారం విద్యార్థులను ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందజేస్తున్న పాఠ్యపుస్తకాలను, దుస్తులను ఆమె అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు తుమ్మల లక్ష్మణ్, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మీ, సునీత, సంధ్య, రాజేంద్రప్రసాద్, అనిత, సత్యం పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలని చైర్‌పర్సన్‌కు వినతి

ఆర్మూర్‌టౌన్, జూన్14: పట్టణంలోని కొత్తబస్టాండ్ ప్రాంతంలో పనులు పూర్తి చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్ దేవి లావణ్యకు వినతిపత్రం అందజేశారు. బస్సులు ఒకే రూట్లో రాకపోకలు జరగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇటీవల బస్టాండ్‌లో ఓ మహిళకు ఆర్టీసీ బస్సు ఢీకొని రెండు కాళ్లకు తీవ్రంగా గాయపడిందని అన్నారు. కాంట్రాక్టర్‌కు సకాలంలో బిల్లులు చెల్లించి పనులను పూర్తిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, నాయకులు భూవనేశ్వర్, రవి, కుల్ దీప్‌శర్మ, జయమ్మ పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటా

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్


ఎల్‌వోసి అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

పెద్దబజార్, ,జూన్ 14: ప్రజలకు ఏ అవసరమున్నా తక్షణమే స్పందించి ఆదుకుంటానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారయణ అన్నారు. శుక్రవారం నగరంలోని వినాయక్‌నగర్ ప్రాంతానికి చెందిన ధర్మవీర్ ఆరోగ్యం బాగలేనందున ధన్‌పాల్ స్పందించారు. సీఎంకు రిఫర్ చేశారు. వెంటనే అధికారులు స్పందించి హైదరాబాద్‌లోని సచివాలయంలో ధన్‌పాల్ రూ.లక్షా 75వేల ఎల్‌వోసి కాపిని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఆపదలో ఉన్నవారికి అందుబాటులో ఉండి ఆదుకుంటానన్నారు. బాధితకుటుంబసభ్యులు ధన్‌పాల్‌కు ధన్యవాదాలు తెలిపారు.

పోయిన పర్సును అప్పగించిన ఆటోడ్రైవర్

ఖిల్లా ,జూన్ 14 :ఉపాధ్యాయురాలు ఆటోలో వదిలివేసిన ఆమె పర్సును పోలీసుల సహాకారంతో ఆటోడ్రైవర్ ఆమెకు అప్పగించాడు.శుక్రవారం ఉదయం 9గంటలకు దీపికారాణి అనే ఉపాధ్యాయురాలు తాను డ్యూకి వెళ్లడానికి ఎక్కవలసిన బస్సు వెళ్లిపోవడంతో బస్సును వెంబడించడానికి ఆటోలో వెళ్లిన ఉపాధ్యాయురాలు హడావిడిలో తన పర్సును అదే ఆటోలో వదిలి వేసి బస్సు ఎక్కిన కొద్దిసేపటికే తాను పర్సును ఆటోలో వదిలివేసిన విషయం గమనించారు. వెంటనే ఈ సమాచారాన్ని ట్రాఫిక్ పోలీసులకు తెలియజేయగా వెంటనే స్పందించిన ట్రాఫిక్ సిబ్బంది ఆటోను గుర్తించారు. ఆటో డ్రైవర్ గణేష్‌తో ఫోన్‌లో మాట్లాడి పర్సును మూడవ టౌన్ పోలీసుల సహాకారంతో ఉపాధ్యాయురాలికి అప్పగించారు.

చికిత్స పొందుతూ వీఆర్ఏ మృతి

డిచ్‌పల్లి, జూన్ 14: మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏ మహేశ్(38) గత కొంత కాలంగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శుక్రవారం మరణించాడని గ్రామస్థులు తెలిపారు. నిబద్ధతతో పనిచేసే సాయిలు మృతి గ్రామస్థులను కలిచివేసింది. మహేశ్ అంత్యక్రియలకు గ్రామ యువకులు విరాళాలు సేకరించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహేశ్‌కు భార్య, ముగ్గురు సం తానం ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

బోధన్‌రూరల్,జూన్14: బోధన్ మండలంలోని అమీర్ అలీ నగర్, మినార్‌పల్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఐకేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం గంగారాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసిందన్నారు. ఏకరూప దస్తులతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ రవీంద్ర బాబు, సీసీ సాయికుమార్, వీవోఏ వెంకటేష్, పంచాయతీ సెక్రెటీ ప్రణవ్, పాఠశాల హెడ్‌మాస్టర్ శివకుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ఎరువులు అందుబాటులో ఉన్నాయి'

సిరికొండ జూన్ 14 : రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని నిజామాబాద్ రూరల్ ఏడీఏ ప్రదీప్‌కుమార్ అన్నారు. సిరికొండ మండలంలోని కొండూర్, షైలారం, సిరికొండ, రావుట్ల గ్రామాల్లో ఎరువులు, పెస్టీసైడ్ దుకాణాలను ఏడీఏ ప్రదీప్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎరువులు కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అవసరం మేరకే ఎరువులను కొనుగోలు చేయాలని ఆయన రైతులకు సూచించారు. అధిక మొత్తంలో ఎరవులను కొనుగోలు చేసి నిలువ చేయకూడదని ఆయన రైతులను కోరారు. పీ వైఎస్ మిషన్ల ద్వారానే రైతులకు ఎరవులును విక్రయించాలని ఏడీఏ డీలర్లను ఆదేశించారు. ఏడీఏ వెంట మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్ ఉన్నారు.


ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఏడీఏ ప్రదీప్‌కుమార్

వృథాగా నూతన ప్రభుత్వ కార్యాలయం

మోస్రాలో మందుబాబులకు అడ్డాగా మారిన వైనం

మోస్రా, జూన్ 14: మండల కేంద్రంలో మండల ప్రభుత్వ కార్యాలయాలు లేక అద్దె భవనాల్లో అరకొర వసతులతో కార్యాలయాలు నడుపుతున్నారు. ఈ అద్దె భవనాల్లో అధికారులకే కాకుండా అవసర నిమిత్తం వచ్చే ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుందని అధికారుల, మండల నాయకుల, ప్రజల కోరిక మేర నాటి ప్రభుత్వం నూతన మండల కార్యాలయ నిర్మాణంలో భాగంగా మోస్రా మండల కేంద్రంలో అన్ని శాఖలు ఒకే దగ్గర ఉండే విధంగా నూతన కార్యాలయ భవనాన్ని నిర్మాణం చేపట్టారు. కోటి రూపాయల ఎస్‌డీఎఫ్ నిధులతో ఈ భవనాన్ని నిర్మాణం పూర్తి చేసి జనవరిలో ఆయా శాఖ అధికారులకు ఇస్తామని మాజీస్పీకర్ బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాని ఇప్పటి వరకు ఇట్టి విషయంపై ఎలాంటి కదలికలు లేవు. ప్రభుత్వం మారిపోగానే ఇక్కడ పనులు ఆగిపోయాయి. ఎందుకు ఏమిటి అనేది తెలియక స్థానిక ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఇన్ని వంద లక్షల రూపాయలు పెట్టి నిర్మాణం చేపట్టిన భవనం అర్థంతారంగా ఆగిపోగా ఇది ఎవరి బాధ్యత, దీన్ని ఎవరు ఎప్పుడు పూర్తి చేస్తారని మండల ప్రజలు ఎదురు చూస్తున్నారు. మందుబాబులకు అడ్డాగా మారింది. ఈ భవనం ప్రభుత్వ కార్యాలయం ప్రభుత్వం పనులకు ఏమో గాని అసాంఘిక కార్యకలాపాలకు, మద్యం ప్రియులకు, సిగరేట్ తాగే యువకులు అడ్డాగా మారింది. కనీసం ఇటు వైపు ఏం జరుగుతుంది అని చూసే నాథుడే లేడు. కావున సంబంధిత అధికారులు, నాయకులు నిర్మాణం మధ్యలో ఆగిపోయిన ఈ భవనాన్ని పూర్తి చేసి తగు సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

● పంచాయతీ రాజ్ ఏఈ పవన్‌ను వివరణ కోరగా ఇప్పటి వరకు కొన్ని బిల్లులు రాలేదు అని కాంట్రాక్టర్ తెలిపారు అని ఆయన అన్నారు.

● ఎంపీడీవో అభిప్రాయం ప్రకారం ఎంపీడీవో కార్యాలయం లేక ప్రస్తుతం రైతు వేదికలో కొనసాగుతున్న విషయం విధితమే. కాని సంబంధిత అధికారి వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్నా నాతో మాట్లాడుతూ ఇంకా రెండు నెలల్లో రైతు వేదిక ఖాళీ చేయాలని తెలిపారని ఆయన అన్నారు. అదే విధంగా అదే జరిగితే ఎంపీడీవో కార్యాలయం కొరకు ఇప్పుడు భవనం నిర్మాణం పూర్తి కాలేదని ఆయన అభిప్రాయం తెలిపారు.


నూతనంగా నిర్మించిన భవనం


గదిలో పగిలిన సీసాలు, సిగరేట్ ముక్కలు

చిన్నారులకు అక్షరాభ్యాసం

రెంజల్,జూన్14: మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఎంపీపీ రజిని కిషోర్, ఎంపీడీవో శ్రీనివాస్‌లు నిర్వహించారు. పాఠశాలలో పునఃప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలన్న ఉద్దేశంతో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో గణేష్ రావు, నోడల్ అధికారి అంజనేయులు, పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగం గౌడ్, సాయారెడ్డి, ఉపాధ్యాయులున్నారు.

నవీపేట: మండలంలోని కమలాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. 3 సంవత్సరాలు నిండిన చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహించారు.

ప్రతి ఇంటికి మిషన్‌భగీరథ నీరు అందించేలా చూడాలి

● అదనపు కలెక్టర్ అంకిత్

ఇందల్వాయి, జూన్ 14: మిషన్‌భగీరథ సర్వేలో భాగంగా శుక్రవారం ఇందల్వాయి మండలంలోని తిర్మన్‌పల్లి, వెంగల్‌పాడ్, ఎల్లారెడ్డిపల్లి, మల్లాపూర్ లోలం గ్రామపంచాయతీలలో మిషన్‌భగీరథ పనులను అదనపుకలెక్టర్ అంకిత్ సందర్శించారు. మిషన్‌భగీరథ పనులు సకాలంలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. స్కూల్‌లలో విద్యార్థులకు యూనిఫాం ఎక్కడైతే రాలేదో అక్కడ త్వరగా యూనిఫాంలను అందజేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మిషన్‌భగీరథ నీటిని అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఇందల్వాయి ఎంపీడీవో అనంత్‌రావు, ఎంపీవో రాజ్‌కాంత్, పంచాయతీకార్యదర్శి ఉన్నారు.

ఫిట్‌నెస్ లేని పాఠశాలల బస్సులను సీజ్ చేస్తాం

● ఎంవీఐ శ్రీనివాస్

బోధన్‌రూరల్,జూన్14: బోధన్ డివిజన్‌లోని ప్రైవేటు పాఠశాలల ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్‌చేస్తామని ఎంవీఐ శ్రీనివాస్ అన్నారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు రోడ్డు ఎక్కితే సీజ్ చేస్తామని ఎంవీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం బోధన్ పట్టణంతో పాటు పలు మండలాల్లో ప్రైవేటు బస్సులను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల బస్సులు ఆర్టీఏ నియమ నిబంధనలు పాటించాలని ఆయన పేర్కొన్నారు. ఫిట్‌నెస్ లేని ప్రైవేటు పాఠశాలల బస్సులను ఫిట్‌నెస్ కోసం ఆర్టీఏ కార్యాలయానికి తీసుకురావాలని ఆదేశించారు. బస్సులను పరిశీలించాకే ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌లు అందజేస్తామన్నారు. ప్రతి బస్సులో ఆర్టీఏ నిబంధనల ప్రకారం అన్ని వసతులు ఉండాలని ప్రతిబస్సులో ఒక అత్యవసర ద్వారం ఏర్పాటు చేయాలని, బస్సు ఫుట్‌బోర్డుపై మొదటి మెట్టు భూమి నుండి 325ఎంఎం ఎత్తుకు మించి ఉండరాదన్నారు. ప్రతి విద్యార్థి, ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు బస్సు ముందుర మెట్లకు సమానంగా రైలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలల బస్సులు ఆర్టీఏ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు.


బస్సుల పత్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

రికార్డు స్థాయిలో డ్వాక్రా రుణాలు

● టీజీబీ రాష్ట్ర చైర్మన్ శోభారిబ్బన్


బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న టీజీబీ రాష్ట్ర చైర్మన్

ధర్పల్లి, జూన్ 14: 24 గంటల్లో జిల్లాలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు రూ.30 కోట్ల రుణాలు పంపిణీ చేసి రికార్డు సృష్టించినట్లు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాష్ట్ర చైర్మన్ శోభారిబ్బన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో టీజీబీ నూతన బ్రాంచ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకేరోజులో జిల్లాలోని 57 బ్రాంచ్ లలో రూ.30 కోట్ల డ్వాక్రా రుణాలు ఆయా సంఘాలకు అందజేశామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. టీజీబీ సేవలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. ఖాతాదారుల సేవలే తమ ప్రథమ కర్తవ్యమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. డ్వాక్రామహిళలు రుణాలు సక్రమంగా వాడుకొని సకాలంలో బ్యాంకులకు చెల్లించాలని ఆమె మహిళా సంఘాలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ చేసిన నలుగురికి ప్రమాదబీమా చెక్కులను అందజేశారు. ప్రతియేడాది రూ.1000లు ప్రమాదబీమా చెల్లిస్తే రూ.20 లక్షలు, రూ.500లు చెల్లిస్తే 10 లక్షల ప్రమాదబీమా వర్తిస్తుందని చెప్పారు. ఇన్సూరెన్స్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన సోనిబాయి, బీమాలకు రూ.20లక్షల చొప్పున, మరో ఇద్దరికి 10లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. వ్యవసాయ రుణాలు రైతులకు అందించేందుకు తమ బ్యాంకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. అన్ని రకాల లోన్‌లను తక్కువ సమయంలో ఇచ్చేందుకు సిబ్బంది ముందుండాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సారిక హన్మంత్‌రెడ్డి, నిజామాబాద్ ఆర్‌ఎం నవీన్‌కుమార్, నాబార్డు డీజీఎం ప్రవీణ్‌కుమార్, నిజామాబాద్ ఎల్‌డీఎం అశోక్ చవాన్, ధర్పల్లి మేనేజర్ విరంచ్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ వంశీకుమార్, వీడీసీ ఛైర్మన్ అర్గుల్ రాజేశ్వర్‌రెడ్డి, ఏపీఎం సునీత, డ్వాక్రా సంఘాల మహిళలు, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లిని కలిసిన ఎమ్మెల్యే ధన్‌పాల్

పెద్దబజార్, జూన్ 14 :తెలంగాణ సచివాలయంలో శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లికృష్ణరావ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. ధన్‌పాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూంలు నిరుపయోగంగా ఉన్నాయని, నాగారంలో నిర్మించిన వాటికి 1.25లక్షలు కలెక్టరేట్ బైపాస్‌లో నిర్మించిన వాటికి 2కోట్లు రూపాయలు, మరమ్మతులకు సివిల్ ఎమినిటీస్ గాను మొత్తం 3.25 లక్షలు మంజూరు చేసి అర్హులైన పేదలకు కేటాయించాలన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అలాగే పలు విభాగాల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.


జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

హెల్త్ క్యాంప్‌ను ప్రజలు వినియోగించుకోవాలి

బోధన్‌రూరల్,జూన్14: ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాహుల్ అన్నారు. శుక్రవారం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆరోగ్య సమస్యలపై ఉచితపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. చర్మవ్యాధి నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేసినట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విద్య తెలిపారు. కార్యక్రమంలో బోధన్ ఆసుపత్రి ఆర్‌ఎంవో డాక్టర్ అబ్దుల్‌రహీం, పిల్లల వైద్య నిపుణులు, చర్మవ్యాధి నిపుణులు, గైనకాలజిస్టు వైద్యులు పాల్గొన్నారు.


మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు


సర్వే నిర్వహిస్తున్న అధికారులు

పకడ్బందీగా మిషన్ భగీరథ సర్వే : డీఎల్‌పీవో

డిచ్‌పల్లి,జూన్ 14:మిషన్ భగీరథ ఇంటింట సర్వే పక డ్బందీగా చేపట్టడం జరిగిందని, డీఎల్‌పీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్లంగి, నడిపల్లి గ్రామాల్లో మిషన్ భగీరథ ఇంటింట సర్వేను ఆయనక్షేత్ర స్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు భగీరథ తాగు నీరు వస్తుందా లేదో వివరాలు అడిగి తెలుసుకు న్నారు. సుద్దపల్లి గ్రామంలో ఈవో పీఆర్డీ మిషన్ భగీరథ సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే వివరాలను గ్రామ కార్య దర్శులు అన్ని గ్రామాల్లో వివరాలు సేకరించాలని సూచించారు. నడిపల్లిలో నాటిన మొక్కలను ఎంపీవో శ్రీనివాస్ గౌడ్ ఆకస్మికంగా పరిశీలించారు. మొక్కలు నాటేందుకు ప్రత్యేక చొరవ చూపిన ఈవో నిట్టు కిషన్ రావును డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్‌లు అభినందిం చారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client namely VEESAM NEELAM S/o V. THIRUPATHI, R/o H.No. 3-10-338/2/B, Beside Munnurukapu Kalyana Mandapam, Nyalkal Road, Rotary Nagar, Nizamabad has lost his original Regd. Sale Deed document bearing No. 891/2022 Dated 22-1-2022 SRO Nizamabad in respect of his RCC Roofed House with open place bearing Mpl. H.No.3-10-338/2/B, constructed in part of Open plot bearing No. (3) lies in Sy.Nos 1581 and 1582 of Nizamabad shivar situated at Beside Munnurukapu Kalyana Mandapam, Nizamabad, Nyalkal Road, Rotary Nagar, Nizamabad while on Dated 30-4-2024 he was travelling on his motorcycle from Gayatrinagar to Phulong Chowrastha, Nizamabad, inspite of his best efforts he could not found it. If any person found the bove said document, hand over the said document to my client Veesam Neelam.

Sd/- MOHD. SADULLAH, Advocate & Notary
R/o H.No.1-3-41, Patigally, Phulong, Nizamabad,
Office: Quilla Roa, Nizamabad, Cell:9059414759

CLASSIFIEDS

WANTED TEACHERS

WANTED SOCIAL AND ENGLISH TEACHERS FOR 5TH TO 10TH CLASSES. CONTACT PHONE NUMBER : CEL : 9440476854
AJZ

CHANGE OF NAME

I, NAKKALA SUMALATHA (OLD NAME) R/O H.NO: 3-14, BADGONI, NANDIPET, NIZAMABAD, TS. I HAVE CHANGED MY NAME AS NAKKA SUMALATHA (NEW NAME) W/O NAKKA MUTHYAMREDDY
AJZ

CHANGE OF NAME

I, NETHI SANTOSH (OLD NAME) R/O H.NO: 10-8-57, GAJULPET, NIZAMABAD, TS. I HAVE CHANGED MY NAME AS NETHI SANTHOSH (NEW NAME) S/O NETHI MALLESH
AJZ

CHANGE OF NAME

I, NAKKALA MUTHYAM REDDY (OLD NAME) R/O H.NO: 3-14, BADGONI, NANDIPET, NIZAMABAD, TS. I HAVE CHANGED MY NAME AS NAKKA MUTHYAMREDDY (NEW NAME) S/O NAKKA NARSA REDDY
AJZ

CHANGE OF NAME

I, NAKKALA BHOJAMMA (OLD NAME) R/O H.NO: 3-14, BADGONI, NANDIPET, NIZAMABAD, TS. I HAVE CHANGED MY NAME AS NAKKA BHOJAVVA (NEW NAME) W/O NAKKA NARSA REDDY
AJZ

ఉద్యోగ అవకాశాలు

★ యాదగిరి గుట్ట హైదరాబాద్ లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు మంచి నైపుణ్యము గల యువకులు కావలెను. జీతం : 10,000 నుండి 30,000 వరకు ఆసక్తి గలవారు సంప్రదించగలరు. షరతులు వర్తిస్తాయి. సంప్ర : సెల్ : 97011 16106, 99638 74875
AJK-185880

CHANGE OF NAME

I, VARAGANTI RAMESH GANGARAM (OLD NAME) R/O H.NO. 4-63, KISANNAGAR, MNDL. BALKONDA, DIST.NIZAMABAD. TS. I HAVE CHANGED MY NAME AS VARANGANTI RAMESH S/O VARANGANTI GANGARAM (NEW NAME)
AJZ

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

Classifieds మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం ప్రతి రోజు... క్లాసిఫైడ్స్

-: సంప్రదించవల్సిన నెంబరు :-
నిజామాబాద్: 99484 06282

రైలు కింద తోసేసి హత్య


మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ఖిల్లా ,జూన్ 14 : నగరంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఇద్దరు గొడవపడి తోసే సిన వ్యక్తి మృతిచెందిన ఘటనలో శుక్రవారం సాయంత్రం జరిగింది. మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన సతీష్‌శర్మ నాందేడ్‌కు చెందిన రాజు అలియాస్ రాజేంద్రర ఘునాథ్‌దొడ్డే(45) గొడవ పడ్డారు. ఈ ఘటనలో సతీష్ రాజును రైల్వేప్లాట్‌ఫామ్‌పైకి నెట్టివేయగా రాజుకు తలపై బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసు ఎస్ఐ సిద్దారెడ్డి తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచనామ నిర్వహించి పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఆర్మూర్‌టౌన్, జూన్14: ఇటీవల ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సు ఢీకొని నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన సుజాత(50) అనే మహిళ చికిత్స పొందుతూ మృతిచెందింది. ఈనెల 12న ఆర్మూర్ ఆర్టీసీ బస్సు రివర్స్ తీయడంతో వెనుక చక్రాల కింద సుజాత పడడంతో రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం రాత్రి ఆ మహిళ మృతి చెందినట్టు పోలీసులు వర్గాలు తెలిపాయి.

ఇసుక టిప్పర్ పట్టివేత

నవీపేట,జూన్14:మండలంలోని అభంగపట్నం సమీపంలో గురువారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. రెంజల్ మండలం సాటాపూర్ నుంచి నవీపేట మీదుగా అభంగపట్నం వైపు వెళ్తున్న ఇసుక టిప్పర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మండలంలోని అబ్బాపూర్(ఎం) సమీపంలో గురువారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న మొరం టిప్పర్‌ను పట్టుకోవడం జరిగిందని తహసీల్దార్ నారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.150	రూ.280	రూ. 300
వెన్‌కాబ్(కిలో)	రూ.155	రూ.285	రూ. 305

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.72,700	రూ.66,900	రూ.915

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : హరోం హర (10.45, 7.25, 10.40)
: ఇన్‌సైడ్ ఔట్-2 (ఇంగ్లీష్ 3డి) (2.00)
: మహారాజ (4.20)
స్క్రీన్-2 : ఇన్‌సాడ్ ఔట్-2 (ఇంగ్లీష్ 3డి) (11.25, 5.00)
: మనమే (1.45, 7.20, 10.35)
స్క్రీన్-3 : మహారాజ (10.45, 10.40)
: మ్యూజిక్ షాప్ మూర్తి (1.50)
: హరోం హర (4.40)
: నీదారే నీకథ (7.55)
స్క్రీన్-4 : చందు ఛాంపియన్ (హిందీ) (10.15, 1.25, 7.20, 10.30)
: ముంజియా (హిందీ) (4.35)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : మనమే (10.50, 1.45, 4.40, 7.35, 10.30)
స్క్రీన్-2 : తమ్ముడు (10.40)
: హరోం హర (1.40, 7.30, 10.30)
: నీదారే నీకథ (4.45)
స్క్రీన్-3 : మహారాజ (10.40, 4.45, 10.40)
: ఇంద్రాణి (1.30)
: మ్యూజిక్ షాప్ మూర్తి (7.45)

దేవి : మహారాజ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ :చందు చాంపియన్ (11.15, 2.15,6.15,9.15)
విజయ్ : హరోంహర (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్